న్యూస్‌రీల్

బెల్లంపల్లిలో రాజ్యాంగ రథయాత్ర

బెల్లంపల్లి: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గురువారం బెల్లంపల్లిలో రాజ్యాంగ రథయాత్రను నిర్వహించారు. దళిత శక్తి ప్రోగ్రాం బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఏఎంసీ ఏరియా నుంచి ప్రారంభమైన రథయాత్ర పుర వీధులమీదుగా కాంటా(అంబేడ్కర్) చౌరస్తా వరకు సాగింది. కార్యక్రమంలో దళిత శక్తి ప్రోగ్రాం నిర్వాహకులు జే.రామస్వామి, ఎల్తూరి శంకర్, చంద్రశేఖర్, సురేందర్, రాజం, నగేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలి

పాతమంచిర్యాల: రాజ్యాంగ పరిరక్షణకు అందరూ ఉద్యమించాలని స్వేచ్ఛ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం సామాజిక సంఘాల నాయకులతో చర్చా వేదిక నిర్వహించి మాట్లాడారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

వాహనాల తనిఖీ

చెన్నూర్: పట్టణంలోని జాతీయ రహదారిపై ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన

రామకృష్ణాపూర్: పట్టణంలోని శ్రీకోదండ రామాలయం దేవాలయ ఆవరణలో కటుకూరి మల్లీశ్వరీ జ్ఞాపకార్థం నిర్మించిన సరస్వతీ ఆలయంలో మహాసరస్వతి విగ్రహ శిఖర ప్రతిష్ఠాపనను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం


పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న ప్రేంసాగర్‌రావు

నస్పూర్: కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ తెలిపారు. రాయల్‌గార్డెన్ వద్ద సింగరేణి విశ్రాంత కార్మికుల కాంగ్రెస్ కార్యాలయాన్ని గురువారం వారు ప్రారంభించారు. పలువురు బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బండారి సుధాకర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న రాజ్‌కుమార్‌గౌడ్

బెల్లంపల్లి: బెల్లంపల్లి రూరల్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా రాజ్‌కుమార్‌గౌడ్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ సీఐగా పనిచేస్తున్న కోట బాబురావును రామగుండం పోలీసు కమిషనరేట్ సీసీ ఆర్‌బీకి బదిలీ చేయగా ఇప్పటి వరకు సీసీఆర్‌బీలో పని చేస్తున్న రాజ్‌కుమార్‌గౌడ్ బెల్లంపల్లి రూరల్ సీఐగా బదిలీపై వచ్చారు. ఈ మేరకు మల్టీ జోన్–1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి సీఐల బదిలీ ఉత్తర్వులను జారీ చేయగా, రాజ్‌కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. సర్కిల్‌పరిధిలోని ఎస్సైలు సీఐ రాజ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం

కోటపల్లి: తెలంగాణ స్టేట్ ఇన్నోవేషనల్ సెల్ ఆధ్వర్యంలో విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు 2023కి అన్నారం గ్రామం నుంచి ఎంపికైన సరిత, రాజశేఖర్, వినయ్, ఇన్‌స్పైర్ మూనక్ అవార్డులో మనిప్రసాద్, గైడ్ సురేందర్ జాతీయ స్థాయికి ఎన్నికైనందున సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.

కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన



భీమారం: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నిర్మించే యాదవసంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు చెర్కు సరోత్తంరెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బుక్యా తిరుమల, యాదవసంఘం నాయకులు వేల్పుల పర్వతాలు, మెండె మల్లేశ్, ఆవుల సురేష్, బీఆర్‌ఎస్ నాయకులు పొడేటి రవి, బుక్యా లక్ష్మణ్ పాల్గొన్నారు.


జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య


భీమారం: తహసీల్దార్ కార్యాలయంలో...


చెన్నూర్: జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


జెండా ఎగురవేస్తున్న ప్రేంసాగర్‌రావు, సురేఖ

త్రివర్ణ శోభితం..!

- ఊరూరా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఊరూరా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, పాఠశాలల్లో తివర్ణ పతాకానికి గౌరవ వందనం చేసి ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. నేటి బాలలు దేశానికి సేవచేసే పౌరులుగా దేశభక్తిని నింపుకోవాలని పలువురు సూచించారు. బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్, టీడీపీ, సీపీఐల ఆధ్వర్యంలో పార్టీల నాయకులు, గనులు, డిపార్ట్‌మెంట్లపై మేనేజర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల పారిశుధ్య కార్మికులను సన్మానించారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బెల్లంపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఆర్డీవో శ్యామలా దేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, నస్పూర్‌లో ఎంపీ బోర్లకుంట వెంకటేశ్‌నేత, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యుడు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, లక్సెట్టిపేటలో మున్సిఫ్ మెజిస్ట్రేట్‌కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్, మందమర్రిలో జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, హాజీపూర్‌లో జిల్లా రవాణాశాఖ అధికారి ఎల్.కిష్టయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఫణీందర్‌రావు, 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో అదనపు కమాండెంట్ ఎం.ఐ.సురేశ్, అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


బెల్లంపల్లిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో..


జెండావిష్కరిస్తున్న జెడ్పీసీఈవో నరేందర్


జన్నారంలో...


జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద..


జెండా ఎగురవేస్తున్న డీటీవో కిష్టయ్య


పొక్కూరులో జెండా ఎగురవేస్తూ..


కన్నెపల్లిలో జెండావిష్కరణ


ఆర్‌కేపీ పోలీస్‌స్టేషన్లో...


కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో...


బెటాలియన్‌లో అదనపు కమాండెంట్


దండేపల్లి: ద్వారకలో విద్యార్థుల ప్రదర్శన


వివేకానంద పాఠశాలలో చిన్నారుల నృత్యాలు


కాసిపేటలో నృత్యం చేస్తున్న చిన్నారులు


వేమనపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్


నెన్నెల: తహసీల్దార్ కార్యాలయంలో...


తాండూర్: జెండావిష్కరణ చేస్తున్న తహసీల్దార్


దీఈవో కార్యాలయం వద్ద...


బెల్లంపల్లిలో వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో...


లక్సెట్టిపేట: తహసీల్దార్ కార్యాలయంలో...

గనులపై గణతంత్ర వేడుకలు

శ్రీరాంపూర్: గనులపై జాతీయజెండా రెపరెపలాడింది. సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్ వద్ద ఏఐటీయూసీ డెప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్కే బాజీసైదా జాతీయజెండాను ఆవిష్కరించగా ఆ యూనియన్ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచీ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు. నస్పూర్‌కాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఆర్కే 8 కాలనీ అంబేద్కర్‌మైదానంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ జెండా ఆవిష్కరించారు. నస్పూర్‌కాలనీలోని హెచ్‌ఎమ్మెస్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ బ్రాంచీ కార్యదర్శి తిప్పారపు సారయ్య జెండా ఆవిష్కరించగా గోళ్ల సత్యనారాయణ, మీస కొమురయ్య, నామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: సింగరేణి ఎలక్ట్రికల్ వర్క్‌షాప్ వద్ద శాంతిఖని గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ విజయప్రసాద్, శాంతిఖని షాఫ్ట్ మైన్ వద్ద గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. సింగరేణి ఏరియా ఆసుపత్రి వద్ద డెప్యూటీ సీఎంవో శౌరి, ఇతర విభాగాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలోనూ జాతీయ పతాకావిష్కరణ జరిగింది. కార్యక్రమంలో శాంతిఖని గని గ్రూప్ ఇంజనీర్ బసవ రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు, గని సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ సిబ్బంది మదన్‌మోహన్, శ్రీనివాసచారి, వేణు, శంకర్, సివిల్ విభాగం సిబ్బంది ప్రదీప్, వెంకటి, మోహన్, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


శ్రీరాంపూర్: నర్సయ్య భవన్ వద్ద...


మాట్లాడుతున్న శాంతిఖని ఏజెంట్ విజయప్రసాద్

అసంపూర్తిగా నిర్మాణం...! | అటెన్షన్ ప్లీజ్..



చెన్నూర్‌రూరల్: మండలంలో పొక్కూరు గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరైనా పనులు నత్తనడకన సాగుతున్నాయి. భవన నిర్మాణం పిల్లర్ల దశలోనే నిలిచిపోగా పాత భవనంలో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకుని పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సంబంధిత అధికారి : టి. శ్రీనివాస్, ఎంపీడీవో ఫోన్ నంబర్ : 9908734963


బెల్లంపల్లి: చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు


జన్నారం: పూజలు చేస్తున్న చిన్నారులు


లక్సెట్టిపేట:శిశుమందిర్ పాఠశాలలో పూజలు

ఘనంగా వసంత పంచమి

బెల్లంపల్లి/జన్నారం/భీమారం/లక్సెట్టిపేట/కోటపల్లి: వసంత పంచమి వేడుకలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో, జన్నారం మండలంలోని రోటిగూడ ఆంజనేయస్వామి ఆలయంలో, రాఘవేంద్ర లిటిల్ హార్ట్స్ పాఠశాలలో, లక్సెట్టిపేట సరస్వతి శిశుమందిర్, క్రిష్ణవేణి పాఠశాలల్లో, భీమారంలో ఇప్పలబొగుడ వద్ద గల అంగన్‌వాడీ కేంద్రంలో, కోటపల్లిలోని శెట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ దేవి సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు.


భీమారంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు


కోటపల్లి: వేడుకల్లో చిన్నారులు, తల్లిదండ్రులు